విజృంభిస్తున్న విష జ్వరాలు

- ఆస్పత్రుల్లో రోగుల క్యూ
- పారిశుధ్యలోపమే కారణం!
- ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో దుస్థితి


రక్త పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది


ఆర్మూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో ఓపీ సేవల కోసం క్యూలో ఉన్న ప్రజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో గత కొన్ని రోజులుగా ప్రభుత్వ ఆస్పత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. ఆర్మూర్‌లోని 36 వార్డులలో పారిశుధ్య నిర్వహణ సరిగా లేకపోవడంతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో పుర ప్రజలు వ్యాధులతో ఆస్పత్రి పాలవుతున్నారు. అయినా సంబంధిత అధికారులు నివారణ చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఫాగింగ్ అంతంతే..

సీజనల్ వ్యాధులకు గురికాకుండా ఉండేందుకు మున్సిపల్ పరిధిలో సిబ్బంది ఫాగింగ్ నిర్వహించాలి, కానీ 36 వార్డులకు కేవలం ఒకే ఫాగింగ్ మిషన్ ఉండడంతో ఎప్పుడో ఒకసారి అలా కొట్టి, వెళ్లిపోతున్నారు. దీంతో దోమలు బాగా పెరిగిపోవడంతో వందలమంది ప్రతిరోజు ఆరోగ్య సమస్యలతో సతమతం అవుతున్నారు. ఆర్మూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రతిరోజు 400 మంది (ఓపీ) వివిధ వ్యాధులకు గురై వస్తున్నారు. రోజు సుమారు 50మంది రక్త పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను అందజేస్తున్నారు. ఏరియా ఆస్పత్రితో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, బస్తీ దవాఖానాల్లో నిత్యం జ్వరం, దగ్గు, దమ్ములతో పాటు ఇతర వ్యాధుల బారిన పడి వైద్య పరీక్షల కోసం క్యూ కడుతున్నారు. మున్సిపల్ అధికారులు ప్రతిరోజు వార్డులలో ఫాగింగ్ చేయడంలో నిర్లక్ష్యం వహించడంతో అనారోగ్యాల బారిన పడాల్సి వస్తుందని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైన మున్సిపల్ అధికారులు స్పందించి దోమల నివారణ చర్యలు తీసుకోవాలని, పారిశుధ్యంపై దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.

చర్యలు చేపడుతాం..



ఆర్మూర్ పట్టణంలోని ప్రతి వార్డులో ఫాగింగ్ చేయిస్తాం. రోడ్లపై నీరు నిల్వలేకుండా చూస్తాం. దోమల నివారణకు చర్యలు చేపడతాం. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
–ప్రసాద్‌చౌహాన్, మున్సిపల్ కమిషనర్, ఆర్మూర్

జాగ్రత్తగా ఉండాలి..



వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. జ్వరం వస్తే వెంటనే ప్రభు త్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలి. అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయి.
– నాగరాజు, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్, ఆర్మూర్

ఓటరు జాబితాపై అఖిలపక్ష సమావేశం


సమావేశంలో పాల్గొన్న నాయకులు

బోధన్: పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ ఓటరు జాబితాపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఆర్డీవో రాజాగౌడ్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. నియోజకవర్గం పరిధిలో ఇప్పటివరకు కొత్త ఓటర్ల నమోదుకు 11,402 దరఖాస్తులు, ఫారం 8వ నంబర్ దరఖాస్తులు 3028, ఫారం 7వ నంబర్ దరఖాస్తులు 338, మొత్తం 14వేల768 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఏమైనా అనుమానాలు, అపోహాలుంటే నివృత్తి చేస్తామని పేర్కొన్నారు. కొత్త ఓటర్ల నమోదుకు చేసుకున్న దరఖాస్తులపై వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేస్తామని ఆర్డీవో స్పష్టం చేశారని నాయకులు తెలిపారు. నాయకులు వీఆర్ దేశాయ్, మేడపాటి ప్రకాష్ రెడ్డి, మోహన్‌రెడ్డి, గంగాశంకర్, పాషా మోహినోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సోయా పంట పరిశీలన


పిప్రిలో సోయాను పరిశీలిస్తున్న అధికారులు

పెర్కిట్(ఆర్మూర్)/కమ్మర్‌పల్లి: ఆర్మూర్ మండలం పిప్రి గ్రామంలో, కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్, హాసకొత్తూర్, చౌట్‌పల్లి గ్రామాల్లో సాగవుతున్న సోయాబీన్ పంటలను బుధవారం రుద్రూర్ కృషి విజ్ఞాన కేంద్రం, వరి మరియు చెరుకు పరిశోధన స్థానం అధికారులు, శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ బాలాజీ నాయక్ మాట్లాడుతూ.. సోయాబీన్ పంటలో తెల్లదోమ, పొగాకు లద్దెపురుగు ఉధృతి అధికంగా ఉన్నట్లు గుర్తించారు. తెల్లదోమ నివారణకు 40ఎంఎల్ అసిటామిప్రిడ్ ఒక లీటరు నీటితో, పొగాకు లద్దె పురుగు నివారణకు 0.4ఎంఎల్ థయోమిథాక్సిన్ మందును క్లోరాంత్రనిలిపోల్ మందును ఒక లీటరు నీటితో కలుపుకుని ఒక ఎకరాకు పిచికారి చేసుకోవాలని సూచించారు. శాస్త్రవేత్తలు అంజయ్య, విజయ్‌కుమార్, దినేష్, ఏడీఏలు విజయలక్ష్మీ, మల్లయ్య, ఉప సర్పంచ్ ఆసపురం శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ సోమహేమంత్ రెడ్డి పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే రూ.5వేల జరిమానా

వర్ని: మండలంలోని సత్యనారాయణపురం గ్రామ పంచాయతీ పరిధిలో బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తే రూ.5వేల జరిమానా విధిస్తామని జీపీ కార్యదర్శి సాయిలు హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించి, ఇష్టానుసారంగా చెత్త పడవేస్తే జరిమానా విధిస్తామని, వారి వివరాలు తెలియచేస్తే రూ.500 నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు.

క్లుప్తంగా

బీజేపీలో పలువురి చేరిక



మాక్లూర్/డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని అమ్రాద్, ముత్యంపల్లి, డొంకేశ్వర్ మండలంలోని గాదేపల్లి, చిన్నయానం, నడ్కుడ గ్రామాల నుంచి పలువురు యువకులు బుధవారం అంకాపూర్‌లోని పైడి రాకేష్‌రెడ్డి గృహంలో బీజేపీలో చేరారు. నాయకులు రమావత్ సురేష్‌నాయక్, బొబ్బిలి రమేష్, మోహన్, హరీష్, సాయిరెడ్డి, ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



ఆర్మూర్‌టౌన్: మున్సిపల్ కార్మికులకు రెండు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం ఆయన యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలో ధర్నా నిర్వహించారు. వెంకట్ మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌చౌహన్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

త్వరలో రోడ్డు పనులు ప్రారంభం



వర్ని: చందూర్–జలాల్పూర్ రోడ్డు వెడల్పు పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు ఆర్ అండ్‌బీ ఎస్‌ఈ రాజేశ్వర్ పేర్కొన్నారు. చందూర్ నుంచి జలాల్పూర్ వరకు రోడ్డును బుధవారం ఆయన పరిశీలించారు. పనుల కోసం రూ.16 కోట్ల నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. సర్పంచ్ సాయిరెడ్డి, ప్యారం అశోక్, శేఖర్ యాదవ్, రాజిరెడ్డి, రామ్‌రెడ్డి ఉన్నారు.

నేటి నుంచి మండల క్రీడాపోటీలు

బాల్కొండ: ఉమ్మడి బాల్కొండ అంతర్ పాఠశాలల మండలస్థాయి క్రీడలను గురువారం నుంచి నిర్వహించనున్నట్లు ఎంఈవో రాజేశ్వర్ అన్నారు. మండలంలోని కిసాన్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆయన క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ చూడలని నిర్వాహకులకు సూచించారు. కన్వీనర్ సాయన్న, సెక్రటరీ రాజుకుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడండి



బాల్కొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములను కాపాడాలని వీడీసీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం వారు తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ వినోద్‌కు వినతిపత్రం అందజేశారు. సర్వే నంబరు 1333లోని ప్రభుత్వ భూమిని కొందరు అక్రమించి, ప్లాట్లు ఏర్పాటు చేస్తున్నారన్నారు. వెంటనే అధికారులు సరిహద్దులను ఏర్పాటు చేయాలని కోరారు. వీడీసీ ప్రతినిధులు అశోక్, గంగారాం, గంగాకిషన్ పాల్గొన్నారు.

ఇష్టపడి చదవాలి



ఆర్మూర్‌టౌన్: విద్యార్థులు ఇష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని డీఐఈవో రఘురాజ్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు నర్సయ్య, చిన్నయ్య, అధ్యాపకులు, స్వర్ణ, రవి, చంద్రశేఖర్, నరేశ్, సుభాష్ విద్యార్థులు పాల్గొన్నారు.

పల్లె పల్లెకు కాంగ్రెస్

వేల్పూర్: మండల కేంద్రంలో బుధవారం పల్లె పల్లెకు, గుండెగుండెకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు ముత్యాల సునీల్‌కుమార్ నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి తనను గెలిపించాలని ప్రజలను కోరారు. ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పథకాలను వివరించారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీరడిభాగ్య, నర్సారెడ్డి, రమణ, దామోదర్‌గౌడ్ పాల్గొన్నారు.

'విత్తన బిల్లులు' ఇప్పించాలి

కమ్మర్‌పల్లి: సోయాబీన్ విత్తనాల కొనుగోలు బిల్లులు ఇప్పించాలని మండలంలోని ఉప్లూర్ రైతులు బుధవారం వ్యవసాయాధికారులకు విన్నవించారు. ఖరీఫ్ సీజన్‌లో ఏర్గట్ల మండలం తొర్తి గ్రామానికి చెందిన గంగాధర్ నుంచి విగోర్ 11 కంపెనీ విత్తనాలు కొనుగోలు చేశామని రైతులు తెలిపారు. కానీ గంగాధర్ బిల్లులు ఇవ్వలేదని పేర్కొన్నారు. అధికారులు స్పందించి బిల్లులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో రాబోయేది డబుల్ ఇంజిన్ సర్కార్



నాగంపేట్‌లో మట్టిని సేకరిస్తున్న బీజేపీ నాయకులు.. గుత్ప గ్రామంలో..

బాల్కొండ: రాష్ట్రంలో రాబోయేది డబుల్ ఇంజిన్ సర్కార్ అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి పేర్కొన్నారు. ముప్కాల్ మండలం కొత్తపల్లి, నాగంపేట్, రెంజర్ల గ్రామాల్లో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో మేరా మట్టి– మేరా దేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన ఇంటింటికి తిరుగుతూ మట్టిని సేకరించారు. అనంతరం మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ.. మోదీ పాలనకు ఆకర్షితులై ప్రజలు బీజేపీ వైపు ఉన్నారన్నారు. పలువురు యువకులు బీజేపీలో చేరగా, వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు గడ్డం సంతోష్‌రెడ్డి, సాగర్, రవి, మాసయ్య, రాజేందర్, ధన్‌రాజ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్ మండలంలో..

మాక్లూర్: మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని గుత్ప గ్రామలంలో బీజేపీ రాష్ట్రకమిటీ సభ్యురాలు విజయంభారతి ఇంటింటికి తిరుగుతూ మట్టి సేకరణ చేపట్టారు. నాయకులు కంచెట్టి గంగాధర్, మారంపల్లి గంగాధర్, పాలేపు రాజు, యామాద్రి బాస్కర్, జెస్సు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లను పర్మినెంట్ చేయాలి


వర్నిలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది


ఆర్మూర్‌లో సమ్మె నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు


వేల్పూర్‌లో


అక్బర్‌నగర్‌లో అంగన్‌వాడి కేంద్రం తాళం పగలగొడుతున్న అధికారులు

వేల్పూర్/ఆర్మూర్‌టౌన్/వర్ని/బోధన్ రూరల్/బోధన్/డొంకేశ్వర్/రుద్రూర్: తమను పర్మినెంట్ చేసి, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని అంగన్‌వాడీ సిబ్బంది డిమాండ్ చేశారు. ఈమేరకు ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వారు చేపట్టిన సమ్మె బుధవా రం కొనసాగింది. అంగన్‌వాడీల సమ్మెకు కాంగ్రెస్ నాయకులు, వినయ్‌రెడ్డి మద్దతు తెలిపారు. అంగన్‌వాడీల సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సరికాదని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి, ఇతర శాఖల అధికారులతో తెరిపించడం ఎంతమేరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వర్ని మండలంలో అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ ఉద్యోగులు వర్ని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రుద్రూర్ మండలం అక్బ ర్‌నగర్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం తాళం పగలగొట్టి అధికారులు కేంద్రాన్ని స్వాధీనంలోకి తీసుకున్నారు. నిర్వహణ బాధ్యతను స్థానిక ఐకేపీ సీఏకు అప్పగించారు.

వాడివేడిగా ఎడపల్లి మండల సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు

ఎడపల్లి(బోధన్): మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన మండల సమావేశం వాడివేడిగా కొనసాగింది. సభకు ఎడపల్లి సర్పంచ్ ఆకుల మాధవి హాజరు కాగా, ఆమె భర్త ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్ హాజరు కావడంపై సభ్యులు అయనను ప్రశ్నించారు. ఎడపల్లిలో పలు ప్రభుత్వ భవనాలు నిర్మించి ఏళ్లైనా గడుస్తున్నా, ప్రారంభానికి నోచుకోలేదని ఆకుల శ్రీనివాస్ సభ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఎంపీపీ శ్రీనివాస్, కుర్నాపల్లి ఎంపీటీసీ రాంరెడ్డి ఉప సర్పంచ్‌తో వాగ్వాదానికి దిగారు. ఇంత జరుగుతున్న ఎంపీడీవో మౌనం వహించడంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరికి సర్పంచ్ మాధవి, ఉప సర్పంచ్ శ్రీనివాస్ సభ నుంచి వెళ్లిపోయారు. అనంతరం ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. చివరికి ఎంపీపీ సమావేశాన్ని చివరి క్షణంలో బహిష్కరించారు. ఉపాధ్యక్షురాలు రజిత యాదవ్, ఇమ్రాన్ ఖాన్, ఎంపీడీవో గోపాలకృష్ణ, తహసీల్దార్ మోతిసింగ్, ఆయా శాఖల అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

16న బోధన్‌లో శివలింగ దీక్ష



బోధన్: పట్టణంలోని జంగమగల్లీ పురాణే(పాడయ్య) మఠంలో ఈ నెల 16న శ్రావణమాసం ముగింపు సందర్భంగా వీర శైవ సమాజ్ ఆధ్వర్యంలో శివ లింగ దీక్ష మహోత్సవం నిర్వహించనున్నారు. ఈమేరకు కార్యక్రమ కరపత్రాలను బుధవారం ఏఎంసీ చైర్మన్, వీరశైవ లింగాయత్ సమాజ్ జిల్లా అధ్యక్షుడు వీఆర్ దేశాయ్ ఆవిష్కరించారు. మహారాష్ట్ర ప్రాంతం తములూర్ మఠాధిపతి శివానంద శివాచార్యులు, సుంకిని సిద్దేశ్వరస్వామి కార్యక్రమానికి విచ్చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నాయకులు నర్సింగ్ అప్ప, శంకరప్ప, పురాణే దిలీప్, కడికే శివ పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహించాలి


బాల్కొండలో మాట్లాడుతున్న అధికారులు

బాల్కొండ: పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహించాలని బాల్కొండ ఉద్యానవన అధికారి రోహిత్ అన్నారు. బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండల పరిషత్ కార్యాలయాల్లో బుధవారం ఆయన ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలోమాట్లాడారు. జిల్లాలో ప్రస్తుత సంవత్సరం 986 ఎకరాల్లో పండ్ల తోటల సాగు లక్ష్యం ఉందన్నారు. వెంటనే రైతులను గుర్తించాలన్నారు. ఎంపీడీవోలు సంతోష్‌కుమార్, దామోదర్, శ్రీనివాస్, ఏపీవోలు ఇందిరా, అనిల్, పూర్ణచంద్, వ్యవసాయ అధికారులు మహేందర్‌రెడ్డి, రాజుకుమార్, తదితరులు పాల్గొన్నారు.

రుద్రూర్ మండలంలో..

రుద్రూర్: మండలంలో 40 ఎకరాల్లో ఉద్యాన వన పంటలు వేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్టు వ్యవసాయ అధికారి నగేష్ రెడ్డి పేర్కొన్నారు. రుద్రూర్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయన సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామంలో కనీసం నాలుగు ఎకరాల్లో ఉద్యానవన పంటలు వేయాలన్నారు. ఎంపీడీవో బాలగంగాధర్, ఎంపీవో సాయిలు ఉన్నారు.

కోటగిరి మండలంలో..

కోటగిరి (రుద్రూర్): కోటగిరి ఉమ్మడి మండలంలో 160ఎకరాల్లో ఉద్యానవన పంటలు సాగు చేయాలని అధికారులు నిర్దేశించారు. కోటగిరి మండల పరిషత్ కార్యాలయంలో ఉద్యానవన పంట సాగుపై బుధవారం జీపీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో వారు సమావేశం ఏర్పాటు చేశారు. ఉద్యానవన పంటలపై అసక్తిగల రైతులను గుర్తించాలని సూచించారు. ఎంపీడీవో మనోహర్‌రెడ్డి, ఎంపీవో మారుతి తదితరులు పాల్గొన్నారు.

నిజాం షుగర్స్‌ను పునరుద్ధరించాలి


మాట్లాడుతున్న మేడపాటి ప్రకాష్‌రెడ్డి

బోధన్: మూసివేతకు గురైన ఎన్డీఎస్ఎల్ ఫ్యాక్టరీని పునరుద్ధరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాష్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని ఫ్యాక్టరీ ఎదుట కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం కొనసాగాయి. దీక్ష శిబిరాన్ని అయన సందర్శించి, మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ముఖ్య ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్సీ కవిత కార్మికుల సమస్యలను పట్టించుకోలేదని ఆరోపించారు. కార్మికుల బకాయి వేతనాలు ప్రభుత్వం వెంటనే చెల్లించి ఆదుకోవాలని పేర్కొన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి సుధాకర్‌చారి, నాయకులున్నారు.

ప్రశాంత్‌రెడ్డికి అండగా ఉంటాం



బాల్కొండ: మండలంలోని కిసాన్‌నగర్‌కు చెందిన మాదిగ సంఘం సభ్యులు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి ప్రశాంత్‌రెడ్డికి అండగా ఉంటామని బుధవారం ఏకగ్రీవ తీర్మానం చేశారు. తీర్మాణ కాపీని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డికి అందజేశారు. నాయకులు దాసరి వెంకటేశ్, మానేటీ నాగాభూషణం, విద్యాసాగర్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి మండల సమావేశం


మాట్లాడుతున్న ఎంపీటీసీ సుధాకర్

కమ్మర్‌పల్లి: మండలకేంద్రంలో బుధవారం ఎంపీపీ గౌతమి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. కోనసముందర్ సర్పంచ్ ఇంద్రాల రూప మాట్లాడుతూ, కోనాపూర్, కోనసముందర్ గ్రామాల మధ్య ఉన్న అటవీ, రెవెన్యూ భూసమస్యపై జాయింట్ సర్వే చేయాలన్నారు. అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఎంపీడీఓ సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ తనిఖీ



బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను బుధవారం ఎంపీడీవో దామోదర్ తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. పాఠశాల ఆవరణను శుభ్రంగా ఉంచాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. ఎస్‌వో వినోదా, ఈవో విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	జవాన్(తెలుగు) - 09.50, 10.10 ది నన్2(తెలుగు) - 1.25, 7.35 జవాన్(హిందీ)- 4.00
స్క్రీన్-2 –	మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి -10.00, 1.10, 4.20, 7.30, 10.40
స్క్రీన్-3 –	ఖుషి - 11.15, 2.40, 6.05, 9.30
స్క్రీన్-4 –	జవాన్(తెలుగు)- 11.00, 2.35, జవాన్(హిందీ)- 6.10, 9.45

సంక్షిప్తం

హైమాస్ట్ లైట్ల కోసం వినతి

నందిపేట్ (ఆర్మూర్): మండలంలోని ఉమ్మెడ, బాద్గుణ గ్రామాలలో హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని ప్రజలు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావుకు వారు వినతిపత్రం అందజేశారు చైర్మన్ సానుకూలంగా స్పందించారు.

ఇంటింటికీ మొక్కలు పంపిణీ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని రెండోవార్డులో బుధవారం కౌన్సిలర్ ఖాందేష్ సంగీత మొక్కలు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఖాందేష్ సత్యం, ప్రశాంత్, ఆర్పీలు మమత, గోదావరి, సిబ్బంది శంకర్, పోశన్న ఉన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్..

రుద్రూర్: కోటగిరి మండలం దేవునిగుట్టతండా, లింగాపూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుధవారం అమ్మనాన్న సేవా ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఏలూరి శ్రీనివాస్ నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

వేల్పూర్: మండలంలోని వాడి గ్రామంలో బుధవారం పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ టీకాలను పశువైద్య సిబ్బంది వేశారు. సర్పంచ్ గోపు మహేశ్, ఎంపీటీసీ శ్రీనివాస్, వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.

మాక్లూర్: మండలంలోని డీకంపల్లి గ్రామంలో పశువులకు గాలికుంటు టీకాలను పశువైద్య సిబ్బంది వేశారు. సర్పంచ్ సాదుల్ సవిత, ఎంపీటీసీ గంగమణి, సిబ్బంది ఉన్నారు.

నిధులు మంజూరు

వేల్పూర్: వేల్పూర్, మెండోరా మండలాల్లో వివిధ కుల సంఘాల భవన నిర్మాణానికి నిధుల మంజూరు పత్రాలను బుధవారం మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఆయా సంఘాల సభ్యులకు అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కఠిన చర్యలు తీసుకోండి

ఆర్మూర్: తనను చర్చి నుంచి బహిష్కరించి, సాంఘిక బహిష్కరణ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితుడు రాపల్లి ప్రసాద్ బుధవారం మానవ హక్కుల కమిషన్ చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. చర్చిలో జరుగుతున్న అవినీతిపై నిలదీసినందుకు చర్చి పాస్టర్‌తో పాటు కమిటీ ప్రతినిధులు తనను బహిష్కరిస్తూ ఏకపక్షంగా నిర్ణయించారన్నారు. తనకు న్యాయం చేయాలని వినతి పత్రంలో కోరారు.

బీజేపీని బలోపేతం చేయాలి



పోతంగల్(రుద్రూర్): రాష్ట్రంలో బీజేపీని బలోపేతం చేయాలని కర్ణాటక రాష్ట్రం బెల్గం బీజేపీ ఎమ్మెల్యే అభయ్ పాటిల్ సూచించారు. పోతంగల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బూత్ స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయాలన్నారు. నాయకులు మాల్యాద్రి రెడ్డి, కొత్తకొండ భాస్కర్, భూపాల్‌రెడ్డి, నాగం సాయిలు, ప్రకాష్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

WALK - IN INTERVIEW



కామారెడ్డి కేంద్రంగా ఉంటూ.. కామారెడ్డి పట్టణములో
నిర్మల్ కేంద్రంగా ఉంటూ.. నిర్మల్ పట్టణములో
మరియు పరిసర ప్రాంతాలలో ప్రకటనలు సేకరించుటకు చురుకైన, వాక్చాతుర్యం గల, ఎదుటి వారిని ఒప్పించి, మెప్పించే నేర్పుగల
Advt. Representatives / ఫీల్డ్ స్టాఫ్ కావలెను. మీ ప్రాంతంలోనే ఒక బాధ్యతాయుతమైన ఉద్యోగం చేయాలనుకుంటే సంప్రదించండి..
విద్యార్హత : 10వ తరగతి లేదా ఆపైన
వయస్సు : 18 సం॥లు ఆపైన
పత్రికా రంగంలో అనుభవం గల వారు మరియు కొత్తవారు కూడా సంప్రదించవచ్చు.
ఇంటర్వ్యూ తేదీ : 15-09-2023 శుక్రవారం రోజున ఉదయం 11 గం॥ల నుండి సాయంత్రం 4 గం॥ వరకు.
ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్స్‌తో ఈ దిగువ చిరునామాలో సంప్రదించగలరు.
సాక్షి
రేపటికి ముందడుగు
సాక్షి యూనిట్ కార్యాలయం: సర్వే నెం. 158/ఎ, గ్రా॥ నడిపల్లి, మం॥ డిచ్‌పల్లి, జిల్లా॥ నిజామాబాద్. 9912220764

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
యం.మధుసూధన్ (ACO) : 9951027699
రాంనాథ్ (నిజామాబాద్ అర్బన్ & రూరల్) : 7997958181
ఎ.శివ (ఆర్మూర్) : 9848956776
పి.కళ్యాణ్ (బోధన్) : 83281 91021
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899